
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.2 కనిష్ఠం 18.7
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
గురువారం 14 ఆగస్టు 2025



బాన్సువాడలో మహిళా విభాగం బ్లూ కోర్ట్ ప్రారంభం

బాన్సువాడ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలో మహిళా బ్లూ కోర్ట్ విభాగం ప్రారంభమైనట్లు సీఐ అశోక్ తెలిపారు. ఈ విభాగం మహిళా సమస్యలపై సత్వరమే స్పందించి వేగవంతమైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు 100 కాల్ చేస్తే వెంటనే బ్లూ కోర్ట్ స్పందిస్తోందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని పూర్తి తరహాలో సద్వినియోగం చేసుకోవాలని సీఐ అశోక్ కోరారు.



మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

• ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నషాముక్త్ భారత్‌లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్‌లో బుధవారం ఎస్పీ రాజేష్‌చంద్ర ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలను నిర్మూలించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా నషాముక్త్ భారత్ అభియాన్‌ను అమలు చేస్తుందని తెలిపారు. మదక ద్రవ్యాల సరఫరా, దుర్వినియోగంపై పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయి నిఘా ఉంచుతోందని అక్రమ రవాణా, సాగుచేసే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్యరెడ్డి, పట్టణ సీఐ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సన్నాల.. బోనస్ ఏదీ?





- యాసంగి బోనస్ నగదు జమ కాక రైతుల ఎదురు చూపులు
- కొనుగోళ్లు పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా అందని బోనస్ డబ్బులు
- వానాకాలం సాగుకు ఆసరా అవుతుందని అన్నదాతల ఆశ
- కామారెడ్డి జిల్లాలో రూ.89.33 కోట్లు బోనస్ పెండింగ్
- 24,566 మంది రైతుల నిరీక్షణ
- ప్రభుత్వం నుంచే జమ కావాలంటున్న అధికారులు

కామారెడ్డి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతులందరికీ భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందించింది. అయితే సన్నాల బోనస్ మాటేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన యాసంగి సీజన్‌లో సన్నధాన్యం సాగు చేసి ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించిన రైతులు బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ పూర్తయి మూడు నెలలు గడుస్తున్నా బోనస్ రాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంటుంది. వానాకాలం సాగు ప్రారంభం కావడంతో బోనస్ డబ్బులు వస్తే ఎంతో కొంత పంటల సాగుకు ఆసరా అవుతుందని అన్నదాత ఆశగా చూస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రైతుభరోసా పెట్టుబడి సాయాన్ని ఖాతాలో జమ చేసినందున అదేవిధంగా సమయానికి బోనస్ డబ్బులు వేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సన్నాలు సాగుచేసి ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించిన సన్నాలకు ప్రభుత్వం ఇంకా చెల్లించలేదు.

జిల్లాలో 3.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

జిల్లాలో యాసంగి సీజన్‌లో 3,82,555 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 73,640 మంది రైతుల నుంచి రూ.887 కోట్లతో మద్దతు ధరకు కొనుగోలు చేశారు. ఇప్పటికే రైతుల ఖాతాలో మద్దతు ధర ధాన్యం డబ్బులు రూ.887 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ధాన్యం కొనుగోళ్లలో జిల్లా రాష్ట్రంలో 5వ స్థానంలో ఉండగా వంద శాతం ధాన్యం డబ్బులను రైతులకు చెల్లించారు. బాన్సువాడ డివిజన్ పరిధిలో 96,723 మెట్రిక్ టన్నులు, జుక్కల్‌లో 77,810 మెట్రిక్ టన్నులు, ఎల్లారెడ్డిలో 1,19,247 మెట్రిక్ టన్నులు, కామారెడ్డిలో 84,182 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు.

బోనస్ డబ్బులు రూ.89.33 కోట్లు పెండింగ్‌లోనే..

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయి నెల రోజులు గడుస్తున్నా బోనస్ డబ్బులు మాత్రం పడడం లేదని రైతులు మండిపడుతున్నారు. ఈసీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 1,78,656 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని 24,566 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. అయితే ఈ రైతులందరికీ మద్దతు ధర డబ్బులను ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. కానీ బోనస్ రూ.89.33 కోట్ల డబ్బులను పెండింగ్‌లో ఉంచారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే పూర్తిస్థాయిలో డబ్బులు రైతుల ఖాతాలో పడుతాయని ప్రభుత్వం చెప్పుకొచ్చింది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ధాన్యం కొనుగోళ్ల పూర్తయి రోజులు గడుస్తున్నా బోనస్ డబ్బులు మాత్రం పడడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆసరా అవుతుందని

రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500ల బోనస్ చెల్లిస్తామన్న ప్రకటనతో రైతులు యాసంగి సీజన్‌లో సన్నరకాలవైపు మొగ్గు చూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ యాసంగి సీజన్‌లో 2.60 లక్షల ఎకరాలలో వరి సాగు కాగా ఇందులో సన్నాలు 80 వేల ఎకరాలకు పైగా సాగు చేశారు. సన్నాలు సాగుచేస్తే దిగుబడులు రావని చీడపీడల బెడదతో నష్టం ఉంటున్నప్పటికీ రైతులు మాత్రం బోనస్‌తో సన్నాలనే సాగు చేశారు. సన్న ధాన్యం విక్రయించేందుకు

(మిగతా 8వ పేజీలో)



నెమలి పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ సభ్యులు

షీ టీమ్ మహిళలకు తోడుగా ఉంటుంది

నసురుల్లాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, షీ టీం మహిళలకు, విద్యార్థినులకు తోడుగా ఉంటుందని షీ టీం సభ్యులు అన్నారు. బుధవారం మండలంలోని నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు షీ టీంపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యుడు అనిల్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పోలీస్ షీటీం సభ్యులచే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సోషల్ మీడియా నందు జాగ్రత్తగా ఉండాలని టీచర్లకు తెలియజేశారు. మహిళల కోసం ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు అనిల్‌కుమార్, ప్రియాంక, ఎస్‌బీ కానిస్టేబుల్ గంగారం, పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



రెడ్డిపేట్‌లో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

మధ్యాహ్న భోజనంలో అవకతవకలు జరుగద్దు

• కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

రామారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. రామారెడ్డి మండలం మద్దికుంట, రెడ్డిపేట్ గ్రామాల్లో ప్రభుత్వపాఠశాలలను బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ వాళ్లతో, పాఠశాల ప్రధానోపాధ్యాయునితో, ఎఈవో నిట్టవు ఆనంద్ రావుతో ఫోన్‌లో మాట్లాడారు. పిల్లల పౌష్టిక ఆహార లోపం రావద్దనే ఉద్దేశ్యంతో వారానికి మూడు సార్లు గుడ్డు పెట్టాలనే నిబంధన ఉందని బిల్లులను సాకుగా చూపి గుడ్డు పెట్టకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇకపై ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం

కామారెడ్డి టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారు జామున మోస్తరు వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 12.6 మి.మీల వర్షపాతం నమోదైంది. గడిచిన 24 గంటల్లో గాంధారి మండలం రామలక్ష్మణపల్లిలో అత్యధికంగా 26.5మి.మీ.లు, గాంధారిలో 20.3, బీబీపేట 19, తాడ్వాయి 18.03, భిక్కనూరు 18, రాజంపేట మండలం ఆర్గోండలో 16.0, మహ్మద్‌నగర్ మండలం ముగ్దుంపూర్‌లో 15.8, నాగిరెడ్డిపేటలో 15.5మి.మీ.ల వర్షపాతం నమోదైంది. అయితే వాతావరణ శాఖ ప్రకటించిన అతిభారీ వర్షాలు(150-250మి.మి) జిల్లా కూడా ఉంది. గురువారం రాత్రి 8 వరకు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

రాజంపేట, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వర్షాల వల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ జానకికి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాల కురుస్తాయని వాతావరణశాఖ తెలపడంతో శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు. మండలంలోని గ్రామాల్లో చెరువులు నిండి అలుగులు పారే ముందు చెరువుల అలుగులు తూముల వద్ద మరమ్మతులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పిట్లశ్రీను, గ్రామ అధ్యక్షుడు రాము, నాయకులు నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నషాముక్త్ భారత్ కోసం పాటుపడదాం

• మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు

బాన్సువాడ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నషాముక్త్ భారత్ కోసం పాటుపడదామని బాన్సువాడ మున్సిపాలిటీ కమీషనర్ శ్రీహరిరాజు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం, మాదకద్రవ్యాలు , ధూమపానం వంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండాలని, ఇతరులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

విద్యార్థుల వీపుపై మోత



- కిలోల కొద్ది పుస్తకాల బరువుతో విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
- చిన్న వయస్సులోనే వెన్నెముకపై భారం
- విద్యార్థి బరువులో 10 శాతం మాత్రమే పుస్తకాల బరువు ఉండాలి
- కానీ అడుగడుగునా నిబంధనలకు పాతర
- అసలు ఎన్నడూ విద్యాహక్కు చట్టంపై అవగాహన కల్పించని విద్యాశాఖ అధికారులు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పుస్తకాల బరువుతో విద్యార్థుల వీపుపై మోత ఎక్కువవుతోంది. చిన్న వయస్సులోనే శరీర బరువుకు అదనంగా కిలోల చొప్పున బరువును మోయాల్సి రావడంతో చిన్నారుల వెన్నుపూస వంగిపోతోంది. ప్రైవేట్ పాఠశాలల పుణ్యమా అని ఒకటి, రెండు తరగతి విద్యార్థులే 10 నుంచి 15 కిలోల పుస్తకాలను మోస్తున్నారు. వాస్తవానికి విద్యార్థి బరువులో 10 శాతం మాత్రమే పుస్తకాల బరువు ఉండాలని విద్యాహక్కు చట్టం చెబుతుందని విద్యార్థి సంఘనాయకులు పేర్కొంటున్నారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు అసలు పుస్తకాలు ఉండవద్దు. కానీ ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. పుస్తకాలు స్కూళ్లలో ఉంచుకునేలా లాకర్ల సదుపాయం ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నా పట్టించుకోవడం లేదు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ లాభాపేక్ష కోసం ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. పలు పబ్లికేషన్స్ రూపొందించిన పుస్తకాలు కొనుగోలు చేసేలా విద్యార్థుల తల్లి దండ్రులకు సూచిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల పేరిట ముద్రించిన పుస్తకాలు, నోట్ బుక్స్ వాడాలని హుకుంలు జారీ చేయడంతో ఏం చేయాలో తెలియక దాదాపు రూ.4వేల నుంచి 6 వేల వరకు డబ్బులు చెల్లించి కొనుగోలుచేయాల్సిన పరిస్థితి తల్లిదండ్రులకు ఏర్పడింది. వీటికి తోడు లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్ తోడు కావడంతో మరో 3 నుంచి 4 కిలోల బరువు అదనంగా ఉంటుంది. ఇలా తరగతి పెరిగే కొద్ది బరువు పెరుగుతోంది. ఈ మోత భారంతో పిల్లలు చిన్నతనం నుంచే ఆరోగ్య సమస్యలతో బాధపడాల్సి వస్తోంది.

వంగిపోతున్న వెన్నుపూస

ఏ వ్యక్తి అయిన నిటారుగా నిలబడాలంటే వెన్నుపూసే ప్రధాన ఆధారం. అలాంటి వెన్నుపూస బాల్యం నుంచే వంగిపోతోంది. దాదాపు ప్రైవేట్ పాఠశాలల్లో (మిగతా 8వ పేజీలో)

భారీ వర్షాల నేపథ్యంలో డ్రైనేజీలను శుభ్రం చేయాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



విద్యానగర్‌లో మురికి కాలువలో నిలిచిన నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కామారెడ్డి మున్సిపల్‌లోని అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలను శుభ్రపరచాలని, ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. బుధవారం విద్యానగర్ కాలనీలోని సాయిబాబాగుడి వద్ద పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీలు, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని, తడి, పొడి చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతిరోజూ వాహనాల ద్వారా చెత్తను సేకరించి డిస్పోజల్ చేయాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ వేయాలని, ఫాగింగ్ చేయాలని, భారీ వర్షం సంభవించినప్పుడు పట్టణ ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకుండా ముందస్తుగా ప్రచారం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డిని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు పనిముట్లను అందజేసి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పనిచేసే కార్మికులకు రేయిన్‌కోట్స్, అత్యవసరమైన ఇతర సామగ్రి అందజేయుటకు వెంటనే ప్రపోజల్స్ పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్‌నాయక్, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ పర్వేజ్, తహసీల్దార్ జనార్ధన్, ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు అలవాటు పడొద్దు

మాదక ద్రవ్యాలకు అలవాటుపడి ఆరోగ్యాన్ని దెబ్బ తీసుకోవద్దని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తమ భవిష్యత్తు సక్రమమైన దారిలో నిర్మించుకోవాలని తెలిపారు. చాలా మంది యువకులు మాదక ద్రవ్యాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల వినియోగం కట్టడి చేయడం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. మహిళలు, పిల్లలు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నషాముక్త్ భారత్ అభియాన్‌ను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి బుధవారంతో 5 సంవత్సరాలు నిండిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్, ఐసీడీఎస్‌పీడీ ప్రమీల, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంత్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ లిటరసీపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా విద్యాధికారి రాజు



ఉపాధ్యాయుల శిక్షణలో మాట్లాడుతున్న డీఈవో రాజు

సదాశివనగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు డిజిటల్ లిటరసీపై అవగాహన పెంచుకోవాలని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. బుధవారం సదాశివనగర్ మోడల్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమ ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1 నుంచి 9 వరకు గణితంలో డిజిటల్ లిటరసీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఒక అధ్యాయంగా చేర్చడం జరిగిందని, ఇందుకు గానూ మొదటి విడతగా ప్రాథమిక స్థాయిలతో గణితం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఈ నెల చివరలో జరిగే కాంప్లెక్స్ సమావేశాల్లో ఇతర ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాలోని 27 ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ ఆధారిత ఎఫ్‌ఎన్‌ఎల్ ల్యాబ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపుకి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని, ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యూసఫ్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, రిసోర్స్‌పర్సన్స్ రాజు, సతీష్, సంతోష్, అనురాధ, శ్రీలక్ష్మీ, 61 కాంప్లెక్స్‌లకు చెందిన 122 మంది ప్రాథమిక గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్షాలు కురువనున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. బుధవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్‌శాఖ, మున్సిపాలిటీ, పోలీసుశాఖ, వ్యవసాయశాఖ, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షపు నీరు నిల్వకుండా కాల్వలను శుభ్రం చేయించాలని, తాగు నీటిని ఏర్పాటు చేయాలని, ప్రభావిత ప్రాంతాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలన్నారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తుల తరలింపులో సహాయ చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, మళ్లింపు విషయాలపై పోలీసులతో చర్చించారు. వరదలు తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, ప్రజలకు విద్యుత్ వైర్లను తాకవద్దని అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రెస్క్యూ బోట్లు, తాళ్లు, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని, పడిపోయిన చెట్లు, శిథిలాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా లోతట్టు ప్రాంతాలు, వరదలకు గురయ్యే ప్రాంతాలకు వెళ్లరాదని, పొంగిపొర్లుతున్న కాలువలు, వాగులను దాటవద్దని సూచించారు. అధికారుల నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీఎస్పీ విఠల్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులున్నారు.



గిర్ని తండాలో తల్లుల ఫొటో తీస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి

ఈ కేవైసీ తల్లి ఆధార్ కార్డుతో సరిపోవాలి

• ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి

మహమ్మద్‌నగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలంలోని గిర్నితండాలోని అంగన్‌వాడీ సెంటర్‌ను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఇటీవల జారీ చేసిన ఆదేశాల ప్రకారం గిర్నితాండాలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేందుకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 6 నెలల నుండి 6 సంవత్సరాల వరకు వయస్సు గల పిల్లల తల్లులకు, గర్భిణీలకు, పౌష్టికాహారం అందుతుందా అని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహార లోపం రాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం గ్రామంలో పిల్లల తల్లుల ఈకేవైసి కార్యక్రమాన్ని పరిశీలించి కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే

నందిపేట,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి):విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడిరాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం నందిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగాత నిఖీచే శారు. అధ్యాపకులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. కళాశాలలో ఉన్న వసతులను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిస్తే భవనానికి ఇబ్బంది ఉందా అని ప్రశ్నిం చారు. ఎడతెరపి లేకుండా అధిక వర్షాలు కురిస్తే భవనంలోకి వర్షం నీరు వస్తుందని, మెయిన్ రోడ్డు నుంచి కళాశాల గదులకు వెళ్లడానికి ఇబ్బం దులు ఎదురైతాయని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్ర ంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో విషజ్వరాలు సోకే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు పటేళ్ల రాజు, నాయకులు నాగసురేష్, పేంటర్‌రాజు, మంగ్లారపు నవీన్ ఉన్నారు.

108వాహనం తనిఖీ



108ను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో బుధవారం బోధన్ డివిజన్ పరిధిలో గల 108వాహనాలను జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సమత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 108సిబ్బంది పనితీరు, పరికరాలు, రికార్డులను పరిశీలించారు. 108సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ బోధన్ డివిజన్ పరిధిలో గల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నిర్మల, 108 సిబ్బంది లక్ష్మణ్, కేశవ్ కుమార్, నరేష్, రాధాకృష్ణ, వెంకట్, శివ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

తాళం వేసిన ఇంట్లో చోరీ



బీరువాను ధ్వంసం చేసిన దృశ్యం

తాడ్వాయి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కరడ్‌పల్లి గ్రామంలో బుధవారం తాళం వేసిన ఇంట్లోచోరీ జరిగినట్లు తాడ్వాయి ఎస్సైమురళీ తెలిపారు.గ్రామానికి చెందిన పరువాజీగారి శివాజీరావు పెళ్లినిమిత్తం ఇంటికి తాళం వేసివెళ్లగా మిట్టమధ్యాహ్నం చోరీజరిగినట్లు తెలిపారు.ఇందులో రెండుతులాల బంగారం,రూ.40వేలవెండి వస్తువులు ఉన్నట్లు బాధితులు తెలిపారు.పోలీసులుకేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లక్కోర వద్ద కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

వేల్పూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం లక్కోర గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న కారును ఢీ కొందని ఎస్సై సంజీవ్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో లక్కోర గ్రామ సమీపంలో హన్మకొండ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు తన ముందున్న కారును ఓవర్‌టేక్ చేస్తు ఎదురుగా వస్తున్న కారును ఢీ కొంది. దీంతో కారు చాలా వరకు డ్యామేజ్ అయిందని ఆ కారు ఏర్గట్ల గ్రామానికి చెందిన షేక్ రఫీక్ ది అన్నారు. కారుడ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి



కావేరి(ఫైల్)

ఆర్మూర్,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కావేరి (16) చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ పట్టణంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన కావేరి పెర్కిట్‌లోని కేజీబీవీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది. సోమవారం అర్ధరాత్రి కాలకృత్యాలు తీర్చుకోవడానికి హాస్టల్‌లోని వాష్‌రూంకు వెళ్లి వస్తుండగా కోతులు వెంట పడడంతో బయపడిన కావేరి హాస్టల్ పోర్టువాల్ ఎక్కి కిందకు దూకడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మట్టిపెల్లలు విరిగి పడి ఒకరి మృతి

ముప్కాల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మిషన్ భగీరథ పైప్‌లైన్ తీస్తుండగా మట్టిలో చిక్కుకుని మృతిచెందిన సంఘటన ముప్కాల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై రజనీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ముప్కాల్ మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా ఒబులేష్ అనే కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న సూరజ్ (33) మట్టిలో కూడుకుపోయి మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో మిషన్ భగీరథ పైపును తీయడానికి సూరజ్, నిషాద్, విరేంద్ర, యాదవులు గుంతలోకి దిగి పైపు భాగంలో గల మట్టిని తీస్తుండగా ప్రమాదవశాత్తు పైప్‌లైన్ పక్కన ఉన్న మట్టిపెల్లలు ఒకేసారి వారిపై పడడం వల్ల సూరాజ్ నిషాద్ పూర్తిగా మట్టిలో కూరుకుపోయాడు. తనను బయటకు తీసి ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు శిక్ష

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్‌జాన్ ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించారు. మరో 15 మందికి జరిమానా విధించారు. సుమారు 28వేల రూపాయల జరిమానా విధించారు. బుధవారం ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించి జడ్జి ముందు హాజరుపర్చగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్‌జాన్ తీర్పును వెల్లడించినట్లు ఆయన తెలిపారు.

.. ఒకరికి రెండు రోజుల జైలు

తాడ్వాయి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి సెకండ్ క్లాస్ న్యాయాధికారి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తాడ్వాయి ఎస్సై మురళి తెలిపారు. మండలంలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెం దిన రాజాగౌడ్ (40) డ్రంకెన్‌డ్రైవ్ కేసులో మద్యం తాగి పోలీసులకు దొరకగా సెకండ్ క్లాస్ న్యాయాధికారి చంద్ర శేఖర్ బుధవారం రూ.రెండు వేలజరిమానా, రెండు రోజు ల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మురళి తెలిపారు.

పలుచోట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం



ఖుద్వాన్‌పూర్‌లో మంజూరు పత్రాలను అందజేస్తున్న కార్యదర్శి నరేష్



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ చేస్తున్న అధికారులు

నందిపేట/ఆర్మూర్/సాలూర/నవీపేట/మోపాల్,/కమ్మర్‌పల్లి/ముప్కాల్/వేల్పూర్ ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): మండ లంలోని ఖుద్వాన్‌పూర్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం ప్రారంభించారు. పలువురి లబ్దిదారుల ఇళ్ళ నిర్మాణంకు మొగ్గ పోశారు. అలాగే లబ్దిదారులకు ఇంది రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంచాయతీ కార్యదర్శి కండెల నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మంగ్లారపు నవీన్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇళ్ళు మంజూరు చేసి, నిధులు కేటాయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం పేరు మార్చి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు మంగ్లారం తుక్కన్న తదితరులు ఉన్నారు.ఆర్మూర్‌లోఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారు లు ఇళ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని ఆర్మూర్ ప్రత్యేక అధికారి, డీసీవో శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవా రం ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లకు మార్క్ అవుట్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో శివాజీ, మాజీ సర్పంచ్ సుర్బిర్యాలజీవన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం పాల్గొన్నారు. సాలూరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటి వరకు ప్రారంభించని వారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని మండల ప్రత్యేక అధికారి సురేష్ కుమార్, సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్తెపు శంకర్, సాలూర సోసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ పెద్దలు, లబ్దిదారులు పాల్గొన్నారు. నవీపేటలో గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి గోవింద్, ఎంపీడీవో నాగనాథ్, ఏపీఎం మహేష్ కుమార్, రవీందర్ నాయక్, హౌసింగ్ ఏఈ, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం ఎంపీడీవో రాములు నాయక్ ముగ్గు పోశారు. కమ్మర్‌పల్లి లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టి అమలు జరుపుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వగం పెంచాలని కమ్మర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐకేపీ ఏపీఎం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు. ముప్కాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరిత గతిన చేపట్టాలని ఎంపీడీవో విజయ భాస్కర్ సూచించారు. వేల్పూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సామూహిక ముగ్గుల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఐకేపీ సీసీ రవి,పంచాయితీ కార్యదర్శి వినోద్, వీవోఏలు మాధురి, కావ్య, లావణ్య, ఆయా మహిళ సంఘాలు వీడీసీ సభ్యులు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి కమిటీల తీరు మారాలి

నిజామాబాద్ లీగల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి):గ్రామ అభివృద్ధి కమిటీల వారు జీవనవిధానానికి హానికరంగా మరాయని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ్ భాస్కర్ రావు అ న్నారు .ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో గ్రామ సర్వ జన సంగం విడిసి మాదిగ కులస్థులను సామాజిక బహిష్కరణ చేసిన విషయాన్ని బాధిత కుటుంబాలు న్యాయసేవ సంస్థకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిసంధ్యారాణి, గ్రామ రేవున్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ లను జిల్లాకోర్టు ప్రాంగణంలోని తన కార్యాలయానికి పిలిపించుకున్న న్యాయాధికారి వారితో సా మాజిక బహిష్కరణకు దారితీసిన పరిస్థితులు, వీడీసీ ఆధిపత్య ధోరణి, చట్ట విరుద్ధ చర్యలులపై వారినుంచి విషయ సేకరణ చేశారు. గ్రామస్థాయిలో అధికారులుగా ఉన్నవారు అదే గ్రామంలో కొందరు చట్టానికి అతీతంగా ఉంటు, మేము చెప్పిందే చట్టం అంటు ఉంటే పై అధికా రులకు నివేదికలు ఇవ్వాల్సినవారు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటే ఎలా అంటు ప్రశ్నించారు.సుర్బిర్యాల్ వీడీసీ ఒక కులంనే లక్ష్యంగా చేసుకుని సాంఘిక బహిష్కరణ చేయ డం నేరపూరిత చర్యేనని ఆయన అన్నారు.గ్రామంలో గ్రా మస్థులందరి భాగస్వామ్యంతో నిర్మించిన మడిగెలను ఒక సామాజిక వర్గానికి ఇవ్వకుండావ్యవహరించడం అన్యా యమేనని తెలిపారు. మడిగెలను గ్రామ పంచాయతీ అధి కారిక అనుమతి ఉన్నదా లేదా తేల్చి ఒకవేల అనుమతి లేకుంటే నోటిస్ జారీ చేసి సీజ్ చేయాలని సూచించారు. వీడీసీలు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యతిరేకించా ల్సిన గ్రామాలలోని యువతలో చైతన్యం కానరావడం లే దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యకలాపాలపై సమగ్ర నివేదికను తయారు చేసుకుని ఉన్నతాధికారులతోపాటు, న్యాయసేవ సంస్థకు అందజేయాలని తెలిపారు. వీడీసీ తిరోగమణ చర్యలకు చట్టంతోనే సరి చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు.క్షేత్రస్థాయిలోవిధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధి కారులు, నీటి పారుదల అధికారులు అందరు తమకున్న అధికా రాలను వినియోగించుకుని వీడీసీల ఆధిపత్యాన్ని అంతం చేయడా నికి సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీడీసీలు కోర్టుల విచారణకు దొరికితే కారగార ఊచలను లెక్కిం చాల్సి ఉంటుందనే విషయాలు వారికితెలియ జేయాలని వారితో అన్నారు.వీడీసీలు చట్టవ్యతిరేకపోకడలను విడనాడాలి అని పేర్కొన్నారు.

అనుమతి లేకుండా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వారిపై కేసు

నవీపేట,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాసర రోడ్డు మూల మలుపులో డీ50 ప్రధాన కాలువ సరిహద్దులో మంగళవారం అర్ధరాత్రి అనుమతి లేకుండా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వినయ్ తెలిపారు. ఇటీవల ప్రధాన కాలువ పక్కన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న రజక సంఘం నాయకులకు ఉన్నతాధికారుల నుండి అనుమతులు తీసుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ వారు అర్ధరాత్రి సమయంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఎస్ఐ పేర్కొన్నారు. ఇరిగేషన్ ఏఈఈ శ్రీధర్ ఫిర్యాదు మేరకు కామయ్య, బోజన్న, నర్సింగ్, ప్రసాద్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మొక్కలు నాటి వాటిని ప్రతి ఒక్కరూ సంరక్షించాలి



బోధన్‌లో మొక్కలు నాటుతున్న దృశ్యం

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శ్రీనివాస కాలనీ సోసైటీలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇందూర్ హైస్కూల్ వ్యవస్థాపకులు కొడాలి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శాఖమూరి వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు మర్కల్ అర్జున్, కార్యదర్శి బిందు, శంకర్, సంజీవ్‌లతో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు

● చోద్యం చూస్తున్న అధికారులు

రెంజల్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి):గ్రామాల్లో మద్యం ఏరులైపారుతున్న అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పేద కుటుంబాలు రోడ్డునపడుతున్నాయి. మద్యం మాఫియాను పెంచి పోషిస్తున్న అధికారులు ఇకనైనా నిద్ర మత్తు వీడి గ్రామాల్లోని బెల్ట్ షాపులపై దాడులు జరిపి వాటిని నియంత్రించాలని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో మద్యం ఏరులై పారుతున్న అధికార యంత్రాంగం ఏం చేస్తున్నారని మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారని ఒక్కోక్వాటర్ బాటిల్‌పైన రూ.10 నుంచి 20వరకు అదనంగా వసూలు చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల గొడవలు జరుగుతున్నాయని గ్రామీణ యువకులు అధిక సంఖ్యలో మద్యానికి బానిసలై చెడు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. గ్రామాలలో రాత్రి 7దాటితే మహిళలు బయటకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

లయన్స్ క్లబ్‌లో అన్నదానం

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు లయన్స్ బసవేశ్వర్ రావు, పావులూరి వెంకటేశ్వర్ రావు, పావులూరి సుబ్బారావు, జెర్సీ తన్నీరు సుబ్బారావు, సూరబత్తుని శ్రీనివాస్ రావులతో లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అసభ్య మెసేజ్‌లు పంపిన వ్యక్తిపై కేసు

బాన్సువాడటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):బాన్సువాడ పట్టణానికి చెందిన ఓ మహిళకు అసభ్య మెసేజ్‌లు పంపిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బాన్సువాడ పట్టణ సీఐ అశోక్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సదరు వ్యక్తి గత కొన్ని రోజుల నుండి మహిళకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో, ఆ మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మహిళ అందించిన ఫిర్యాదు మేరకు ఆ వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా మహిళలను ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా కానీ వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్ హెచ్చరించారు.

పిల్లలకు బెల్టుల అందజేత

వర్ని,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి):మండలంలో తగిలేపల్లి ప్రాథమికోన్నతపాఠశాలలో గురువారం విద్యా ర్థిని, విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డిని గ్రామ కమిటీ చైర్మన్ గుజ్జ శంకర్, విండోవైస్ చైర్మన్ తొంటశంకర్‌లు సన్మానించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం రత్నాకర్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్నం భోజనం పట్ల నిర్లక్ష్యం తగదు

● సాలూరా మండల ప్రత్యేక అధికారి సురేష్



రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

సాలూర,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పట్ల నిర్లక్ష్యం తగదని నాణ్యతను పాటించాలని సాలూర మండల ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు. బుధవారం సాలూర మండలంలోని హున్స పాఠశాలలో ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సాలూర విద్యాశాఖ అధికారి మంజూష, ఏపీఎం సాయిలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

మహిళా సంఘాల ఉత్పత్తులను ఆదరించాలి

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ మహిళ సంఘ టల సభ్యులను పేదరికం నుంచి బయటకు తీసుకు రావడానికి మెప్మాద్వారా పేదరిక నిర్మూలనకార్యక్రమాలను అమలుచేస్తుందని బోధన్ మున్సిపల్‌కమిషనర్ రాజు అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూమహిళ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను, ఆహర పదార్థాలను ప్రదర్శించడం, అమ్మడం కొరకు ప్రత్యేకంగా మహిళ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన మేళ, ఫుడ్ ఫెస్టివళ్లను ఏర్పాటు చేసి వాటిని మార్కెట్‌లో ప్రచారం కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో ఆదేశాల మేరకు మెప్మా మహిళ సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి ఫుడ్ ఐటమ్స్, ఆహర పదార్థాలు, స్వీట్లను మహిళ సంఘాల సభ్యుల ద్వారా కొనుగోలు చేయాలని తద్వారా వారికి ఆదాయం సమకూరుతుందన్నారు. కాబట్టి అందరు కూడా స్థానిక మహిళ సంఘ సభ్యులను ప్రోత్సాహించాలన్నారు.

ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ

రుద్రూరు,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు ఇంటింటి జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో గ్రామంలోని ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు అలపాటిహరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, ఉపాధ్యక్షులు భోజిగొండ అనిల్, జీలకర్ర విజయ్, కోశాధికారి కటిక రామ్‌రాజ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివప్రసాద్,నారోజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందు తాగి యువకుడి దుర్మరణం

రామారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి గ్రామానికి చెందిన పోగుల నాగరాజు (37) కొంత కాలంగా మద్యం, పేకాట అలవాట్లకు బానిసై మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఎస్సై కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. యువకుడు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మానసిక ఒత్తిడికి గురై ఆగస్టు 1వ తేదిన ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆగస్టు 9వ తేదిన గుర్తు తెలియని గడ్డి మందు తాగిన పరిస్థితిలో కుటుంబ సభ్యులు గుర్తించి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెడికేర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచి మృతి చెందాడు. మృతుడికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఈ ఘటనపై రామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై లావణ్య వివరించారు.

పోచంపల్లిలో సీడ్ బాల్ క్యాంపెయిన్ కార్యక్రమం

వేల్పూర్ ,ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం పోచంపల్లిలో బుధవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సీడ్‌బాల్ క్యాంపెయిన్ (విత్తనాల బంతులు) కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో విత్తన బంతులు తయారు చేయించి గ్రామ కమిటీకి చెందిన కామన్ ల్యాండ్‌లో విద్యార్థులతో వేయించారు. ఈ విత్తన బంతులు వేయడం ద్వారా వర్షం పడ్డప్పుడు అనుకూలమైన వాతావరణం విత్తన బంతులో ఉన్న విత్తనానికి అందినప్పుడు మొలకెత్తి పర్యావరణం కాపాడడానికి దోహద పడుతుందని వివరించారు. విత్తన బంతులు తయారు చేసుకోవడానికి 60 శాతం ఎర్రమట్టి, 30 శాతం కంపోస్టు, 10 శాతం బొగ్గు పొడి లేదా బూడిద, కొంత నీటిని కలుపుకుని మిశ్రమం చేసి చిన్నబంతి చేసుకుంటు విత్తనాన్ని మధ్యలో పెట్టి గుండ్రంగా చేసుకోవాలన్నారు.నీడలోఒక టి రెండు రోజులు ఆరబెట్టి తర్వాత ఆ బంతులు మనకు కావాల్సిన చోట చల్లుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ప్రోగ్రాం మేనేజర్ ఉదయ్, ఉపేంద్ర, సీఆర్‌పీలు శ్రీనివాస్, మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల బంతులను చల్లుతున్న విద్యార్థులు

దేశ సంపదను కార్పొరేట్ల చేతుల నుంచి కాపాడుకుందాం

నవీపేట,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నామని సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. 1942 ఆగస్టు 13న మహాత్మ గాంధీ బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారని అదే స్ఫూర్తితో తాము కార్పొరేట్‌లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్, గోవింద్, ఆంజనేయులు, మహబూబ్, రాధ పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు పాటించాలి



ఏర్గట్లలో మాట్లాడుతున్న ఎస్సై పడాల రాజేశ్వర్

ఏర్గట్ల, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పడాల రాజేశ్వర్ మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఉన్నందున పోలీసులు సూచించిన సూచనలు తూచ తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలగ్రామాలకు చెందిన పలు సంఘాల సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గొల్లపేట ఇందిరమ్మ కాలనీని వార్డుగా ప్రకటించాలి

కమ్మర్‌పల్లి ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్ని కల వరకు కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని గొల్లపేట ఇందిరమ్మ కాల నీని 15వార్డుగా ప్రకటించాలని కమ్మర్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు.అధికారులు ఇందిరమ్మ కాలనీ వాసులఇబ్బందులను గుర్తించి ఈకాలనీని ప్రత్యేక (15వ) వార్డుగా ప్రకటించాల ఈ విషయం ఎన్నికల కమిషన్‌కు చేరవేయాలని పేర్కొన్నారు. ఆమేరకు ఎంపీడీవో రాజా శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

పచ్చల నడ్కుడలో పార్వతి పరమేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపనలో అన్వేష్‌రెడ్డి

వేల్పూర్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి):పచ్చల నడ్కుడలోని కోదండ రామాలయ ఆవరణలో నిర్మించిన ఆలయంలో బుధవారం పార్వతి పరమేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ కర్మణహావచనం మంత్ర మూర్తి శిఖర ప్రాణప్రతిష్ట దృక్‌బలి, బూత బలి పూర్ణాహుతి , అవభృతం కార్యక్రమాలతో పాటు పార్వతి పరమేశ్వర శాంతి కళ్యాణ మహోత్సవం భక్తుల శివనామ స్మరణ మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితుడు కోచగంటి శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణలతో హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం వంటి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాల కమిటి చైర్మర్ అంకన్నగారి జనార్ధన్,గ్రామకమిటి, ఆలయకమిటి సభ్యులు, గ్రామ ప్రముకులు, భక్తులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సుభాష్‌నగర్/జక్రాన్‌పల్లి/ముప్కాల్/ఆర్మూర్/కమ్మర్‌పల్లి/కోటగిరిఆగస్టు13(ఆంధ్రజ్యోతి)మాదక ద్రవ్యాల నివారణపై నగరంలోని జీజీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల మాదక ద్రవ్యాల కమిటీ సమన్వయకర్త రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. సమాజాన్ని మాదక ద్రవ్యరహిత సమాజంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర ముఖ్యమైందని అన్నారు. క్రమ శిక్షణ కలిగిన అలవాట్లను ఏర్పర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రామకృష్ణ, రామ స్వామి, రంగరత్నం, రాజేష్, వినయ్‌కుమార్, నహెద బేగం, రంజిత, దండుస్వామి, రమేష్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, పూర్ణచందర్ రావు, వెంకటరమణ, సుధాకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.ఆర్మూర్‌మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు మాదక ద్రవ్యాల నివారణ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసైబంగారు భవిష త్తు పాడుచేసుకోవద్దని బాల్కొండ ఎస్సై శైలేందర్ విద్యార్థులకు సూచించారు.అంతే కాకుండా ఇవ్ టీజింగ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ కు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసినచో విద్యార్థులు తమకు 1908 నంబర్‌కు పోన్‌చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రజియోద్దిన్ అస్లాం, ఎంఈవో బట్టు రాజేశ్వర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో మాదక ద్ర వ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సైమాలిక్ రహ్మాన్ అన్నారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో గంజాయి, డ్రక్స్‌లాంటి మత్తుపదార్థాలు జోలికి వెల్లకుండా బాగా చదివి ప్రయోజకులు కావాలని కమ్మర్‌పల్లి ఎస్సై అనీల్‌రెడ్డి అన్నారు.కోటగిరిలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోటగిరి ఎస్సై సునీల్ సూచించారు. కోటగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు ఎస్సై సునీల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆలూర్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): రాబోయే రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలూర్ తహసీల్దార్ రమేష్ సూచించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు, చెరువులు,కుంటలు వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా పడిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. పాత కట్టడాలు పాడుబడిన ఇళ్లు, గోడలు, వర్షాల తాకిడితో కూలిపోవచ్చని అటువంటి సందర్భాల్లో వెంటనే తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

మోస్రా,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలోని ప్యూచర్ లైన్ పాఠశాలలో బుధవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుని, గోపికల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రియాంక, స్వప్న అకాడమిక్ ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





"విదేశీయుల పాలన నుంచి భారతదేశ విముక్తి లక్ష్యంగా సాగిన పోరాటాలు, ఉద్యమాలు, మహనీయుల త్యాగాల ఫలితం ఈనాడు మనమంతా అనుభవిస్తున్న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు. తెలుగు నేల మీద సంఘ సంస్కరణోద్యమం, జాతీయోద్యమం కలగలిసి... మానవీయ విలువలకు పట్టంకట్టిన అద్భుతమైన కాలం అది. ఆ మహత్తర ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షులు మాత్రమే కాదు, అందులో భాగస్వాములు... గుత్తా జవహరీబాయి, రావూరి మనోరమ, ఏటుకూరి కృష్ణమూర్తి. 'స్వరాజ్యం మా జన్మహక్కు..' అని నినదించి జైలుకు వెళ్లిన, ఆ ముగ్గురు స్వాతంత్ర్య సమరయోధులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'నవ్య' పలకరించింది.

ఆ త్యాగాలకు ఏదీ విలువ?

రహస్యంగా పత్రికలు బట్వాడా చేశా...

- ఏటుకూరి కృష్ణమూర్తి, 104 ఏళ్లు

"సామాజిక మార్పును కోరే కమ్యూనిస్టులే కలసి పని చేయలేకపోతున్నారు. ఇక సామాన్యులు ఐకమత్యంతో ఉండాలని కోరుకోవడం అత్యాశ అవుతుందేమో. గుంటూరు టౌన్ హైస్కూల్లో ఎస్ఎల్‌సీ చదువుతున్న రోజుల్లో 'క్విట్ ఇండియా' ఉద్యమానికి మద్దతుగా మేము నిరసన సభ నిర్వహించాం. కొందరు స్నేహితులం కలసి లాలాపేట పోలీస్ స్టేషన్‌మీద జాతీయ జెండా ఎగరేశాం. దాంతో పోలీసులు మమ్మల్ని అరెస్టు చేసి గుంటూరు సబ్ జైలులో నిర్బంధించారు. మాకు సంఘీభావంగా స్థానికులు పెద్ద సంఖ్యలో పరామర్శకు వస్తుండడంతో... మమ్మల్ని బాపట్ల, మంగళగిరి... అలా రకరకాల ప్రదేశాలు తిప్పారు. మేము నాలుగు నెలలకు పైగా జైలు జీవితం గడిపాం. దేశభక్త కొండా వెంకటప్పయ్య గారి మనుమలు నాకు మంచి స్నేహితులు. వారి ఇంటికి తరచుగా వెళ్లేవాణ్ణి. మరోవైపు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు లాంటి నాయకులను కలిసేవాణ్ణి.



ఆర్మీలో తిరుగుబాటు...

మా బాబాయి ఏటుకూరి జోగిరాజు సైమన్ కమిషన్ వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నేనూ జాతీయోద్యమంలోకి వెళ్లాను. విజయవాడ నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ 'స్వతంత్ర భారత్' పత్రిక ప్రచురించేది. ఆ పత్రికను గుంటూరులోని జాతీయోద్యమ నాయకులకు పంచే బాధ్యత నాది. అలా రహస్యంగా చాలాకాలం ఆ పత్రికల్ని బట్వాడా చేశాను. కొన్నాళ్లకు 'బ్రిటిష్ - ఇండియా ఆర్మీ'లో చేరాను. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రాయల్ ఇండియన్ నేవీ సైనికులు తిరుగుబాటు ప్రారంభించారు. వారికి మద్దతుగా నేనూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నాను. మమ్మల్ని అరెస్టు చేసి, లాహోర్ జైల్లో కొన్నాళ్లు నిర్బంధించారు. దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత మమ్మల్ని విడుదల చేశారు. ఆ వెంటనే ఆంధ్రా రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా కర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో చేరాను. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు నావంతుగా సహకారం అందించాను. ప్రస్తుతం స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. రోజూ దినపత్రికలే నా కాలక్షేపం."

అమ్మతో కలసి జైలుకెళ్లాను

- రావూరి మనోరమ, స్వాతంత్ర్య సమరయోధురాలు, 98 ఏళ్లు

"సొంత గొడవే కానీ స్వాతంత్ర్యోద్యమ విలువలు ఈనాడు పట్టినదెవరికి? ఆనాడు అంతా ఒక్కటై దేశంకోసం పోరాడాం. ఈనాడు ఎవరికి వారు గొప్పగా బతకాలని ప్రతిఒక్కరూ ఆరాటపడుతున్నారు. వ్యక్తిగత స్వార్థం పెరిగింది. మనం ఇవాళ అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు తమకు పుట్టుకతోనే వచ్చినవేనన్నది ఈ తరం అభిప్రాయం. అవి ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించాయన్న కనీస స్పృహ, ఆలోచన నేటి యువతీ, యువకుల్లో లేకపోవడం బాధాకరం. ఉద్యోగరీత్యా ఎన్నో మంచి అవకాశాలను సునాయాసంగా వదిలి జాతీయోద్యమానికి అంకితమయ్యారు మా నాన్న గోపరాజు రామచంద్రరావు (గోరా). సమాంతరంగా ఆంధ్ర దేశంలో కుల నిర్మూలనోద్యమానికి నాయకత్వం వహించారు. నాస్తికోద్యమంలో ఆయనకు శిష్యుడైన రావూరి అర్జునరావుతో నాకు వివాహం జరిపించి గొప్ప ఆదర్శవాదిగా నిలిచారు. ఇప్పుడు ఆ నిబద్ధత, చిత్తశుద్ధి, నిజాయితీ సమాజంలో పెద్దగా కనిపించడం లేదు.

క్విట్ ఇండియా పోరాటం...

ఒక్క స్వాతంత్ర్య పోరాటమే కాదు, సామాజిక మార్పు కోసం మా నాన్న తలపెట్టిన ప్రతి సంఘ సంస్కరణ ఉద్యమంలో అమ్మ సరస్వతీ గోరాతో పాటు మేమంతా పాల్గొన్నాం. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో విజయవాడలోని ఒకచోట అమ్మ, మా మేనత్త సామ్రాజ్యంతో పాటు నేను, మరి కొంతమంది మహిళలం సమావేశమయ్యాం. అప్పుడు నా వయసు 14 ఏళ్లు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలిస్తూ ర్యాలీకి అలా కదిలామో లేదో... మమ్మల్ని పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ సబ్ జైలులో కొన్ని రోజులు నిర్బంధించిన తర్వాత... మమ్మల్ని రాయవెల్లూరు జైలుకు తరలించారు. కారాగారం అనే మాటే గానీ... ఆట, పాటలతో చాలా సందడిగా ఉండేది. ఒకరితో ఒకరు ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో మెలిగేవాళ్లు. జైలర్లు కూడా మమ్మల్ని చాలా గౌరవంగా చూసేవారు. ఆ ఆరునెలల జైలు జీవితం మరచిపోలేని జ్ఞాపకాలను మిగిల్చింది.

మహాత్ముడు నిర్ణయించిన ముహూర్తం...

అర్జునరావుతో నాకు వివాహం నిశ్చయించిన తర్వాత ఆ విషయాన్ని గాంధీగారికి మా నాన్న చెప్పారు. బులుసు సాంబమూర్తి గారి ద్వారా నా ఇష్టాయిష్టాలను తెలుసుకున్న తర్వాత... సేవాగ్రామ్‌లో తన చేతుల మీదుగా మా పెళ్లి జరిపిస్తానని మహాత్మా గాంధీ మాట ఇచ్చారు. అయితే... రెండేళ్లు ఆగమన్నారు. నాకు తూర్పుగోదావరి జిల్లాలోని కస్తూర్బా ఆశ్రమంలో జీవన నైపుణ్యాల శిక్షణ ఇప్పించాల్సిందిగా ఆదేశించారు. అర్జున్‌రావును తన వెంట వార్ధాకు తీసుకువెళ్లారు. ఏడాది తర్వాత ఒక రోజు... 1948, మార్చి 13న మా వివాహానికి మహాత్మాగాంధీ ముహూర్తం ప్రకటించారు. అంతా సవ్యంగా సాగుతోందని అనుకుంటున్న సమయంలో... ఆ ఏడాది జనవరి 30న గాంధీ హత్యకు గురయ్యారు. బాపూజీ లేకపోయినా, ఆయన నిర్ణయించిన ముహూర్తానికి సేవాగ్రామ్‌లోని కస్తూర్బా కుటీరం దగ్గర ఆనాటి దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ లాంటి మహనీయుల సమక్షంలో... అర్జునరావు, నేను నూలుదండలు మార్చుకొని వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాం. అతిథులకు వేపిన వేరుశెనగపప్పు, బెల్లం పంచారు.

లోక్‌నాయక్ పరామర్శ...

వివాహానంతరం కృష్ణాజిల్లా వానపాములలో కొన్నాళ్లు ఉన్నాం. ఆ సమయంలో నా యోగక్షేమాలు తెలుసుకోవడంకోసం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణగారు ఆ ఊరు వచ్చారు. గ్రామంలోని దళితవాడలో మేము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చూసి మెచ్చుకొన్నారు. తర్వాత 1960 నుంచి నలభై ఏళ్లకు పైగా గుడివాడలో 'అంబేద్కర్ హరిజన బాలికా వసతి గృహం' నడిపాం. వారందరికీ నేనే స్వయంగా వండి వడ్డిస్తే, అమ్మాయిల చదువు బాధ్యతను అర్జునరావు చూసుకున్నారు. అలా ఎంతో మంది నిరుపేద అమ్మాయిలకు తల్లిదండ్రులుగా మారి, చేతనైన సాయం అందించడానికి ప్రయత్నించాం. ఒంట్లో ఓపికున్నంత కాలం పార్టీ రహిత ప్రజాస్వామ్యాన్ని, నాస్తికవాదాన్ని విస్తృతంగా ప్రచారం చేశాం. ఇప్పుడు మా పిల్లలు మిలాప్, చునావ్, సాదిక్, పవర్, అమ్మాయి నూయజ్ కలసి 'మార్పు' ట్రస్ట్ ద్వారా కొన్నిసామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదు

- గుత్తా జవహారి బాయి, 102 ఏళ్లు

"పెద్ద వయసు వల్ల కాలు బయట పెట్టలేకపోయినా, బయట ఏం జరుగుతోందో నాకు తెలుసు. టెలివిజన్‌లో ముఖ్యమైన వార్తలు ప్రతిరోజూ తప్పనిసరిగా చూస్తాను. నేటి రాజకీయాలు బాగోలేవు. అంతా స్వార్థం, అవినీతి, నిలకడలేనితనం. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు అయినా... ఈ దేశంలో ఇంకా కూడు, గూడులేనివారు ఎంతోమంది ఉన్నారంటే, సంపూర్ణ స్వాతంత్ర్యం రాలేదనే కదా అర్థం! ఏమయ్యాయి ఆనాటి స్వాతంత్ర్యోద్యమ ఆశలు, ఆకాంక్షలు? జాతీయోద్యమంలో మా కుటుంబం మొత్తం పాల్గొని జైలుకు వెళ్లింది. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కారణంగా నా భర్త గుత్తా సుబ్రహ్మణ్యం సోదరులు రామానుజయ్య, రాఘవయ్య, చలమయ్య, మా ఆడపడుచు రాజారత్నం, నా పెద్ద తోటి కోడలు సుందరమ్మ... వీరంతా జైలు శిక్ష అనుభవించారు. సుందరమ్మ అయితే విష జ్వరంతో బాధపడుతూ రాయవెల్లూరు జైలులోనే మరణించింది. 'బ్రిటిష్ ప్రభుత్వం నశించాలి', 'స్వాతంత్ర్యం కావాలి' అని రోడ్డుమీద నినాదాలు చేసినందుకు నన్నూ అరెస్టు చేసి, కొద్దిరోజులు జైల్లో ఉంచారు.

నేతాజీకి మా నాన్న స్నేహితుడు

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌కు మా నాన్న గుంటూరు సుబ్బారావు మంచి స్నేహితుడు. కోల్‌కతా ఒరియంటల్ కాలేజీలో వారిద్దరికీ పరిచయం. వారిమధ్య చాలాకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నడిచాయి. నేతాజీ స్ఫూర్తితో మా నాన్న కూడా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. నాన్నకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సత్సంబంధాలున్నాయని తెలిసి పోలీసులు చాలారోజులు ఆయనను వెంటాడారు. అటు నా పుట్టింటివారు, ఇటు మెట్టినింటి వారు స్వాతంత్ర్యోద్యమంతో పాటు సంఘ సంస్కరణోద్యమంలోనూ భాగమయ్యారు. ఇప్పుడు ఆ విలువలను కొనసాగించడానికి యువత ముందుకు రావాలి. మహనీయుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలి."

● సొంత్వన్, ఫొటోలు: హరిప్రేమ్

పోస్టాఫీస్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

● ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బీజేపీ నాయకుల వినతి

నందిపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో నిర్మిస్తున్న పోస్టాఫీస్ పనులను వేగవంతం చేయించాలని బుధవారం ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గడ్డం చిన్నారెడ్డి, కొహినూర్ భోజన్న, వీరేశం, దమ్మాయి సుధాకర్, సూది సాయికుమార్, పంచరెడ్డి ఏర్రన్న, మంగ్లారం నవీన్, శ్రీనివాస్ ఉన్నారు.

డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు వ్యాపారులు దినేష్‌రెడ్డి, హితేన్, లక్ష్మణ్ వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని అర్వింద్ నివాసంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. డ్రైపోర్ట్‌తో పాటు ఇతర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో దినేష్‌రెడ్డి, హితేన్, లక్ష్మణ్, స్రవంతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు

బోధన్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బోధన్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం 70లక్షలు మంజూరు చేసినందుకు ఎంపీ ధర్మపురి అరవిందకు బోధన్ బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం బోధన్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు వసులోటి గోపికిషన్, రూరల్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ జిల్లా కేంద్రంలో ఎంపీ అరవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోధన్ రాజకీయ పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షులు ఏనుగంటి గౌతం, బీజేపీ నాయకులు గుంత గంగాధర్, కస్పాలింగం తదితరులున్నారు.

నిజామాబాద్ రెవెన్యూ డివిజన్‌లో కంట్రోల్ రూమ్

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో 24గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటూ ఈనెల 13 నుంచి 16 వరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ ఆర్‌డీవో రాజేందర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13 రాత్రి 8గంటల నుంచి ఈనెల 16 ఉదయం 8గంటల వరకు సిబ్బందిని నియమించామని వర్షాల వల్ల ఎవరైనా ఇబ్బందులు పడితే 08462-295459 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

నిజామాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఈనెల 15న జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని తెలిపారు.

మాదక ద్రవ్యాలపై వ్యతిరేక ప్రతిజ్ఞ

ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మాదకద్రవ్యాల జోలికి పోమని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, సిబ్బంది బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. నషాముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాల విద్యార్థు చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. తమ పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం జరిగితే పోలీసు యంత్రాంగానికి సమాచారం ఇచ్చి, సమాజ రక్షణకు తోడ్పడుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకాంత్, కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమన్వయకర్త డాక్టర్ శంకరయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి

● నిజామాబాద్ కలెక్టర్

మోపాల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్ష సూచనల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్‌పల్లి, పాల్దా గ్రామాలలో కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తిర్మన్ పల్లి రైతు వేదికను కలెక్టర్ సందర్శించగా, వ్యవసాయ విస్తీర్ణ అధికారి (ఏఈఓ) అందుబాటులో లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రైతు వేదికకు తాళం వేసి ఉండడం, పలువురు రైతులు బయట నిరీక్షిస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందుకు ఫోన్ చేసి అక్కడికి పిలిపించారు. అదే సమయంలో ఏఈఓ కూడా చేరుకోగా, రైతు వేదిక వద్ద రైతులకు అందుబాటులో లేకుండా ఎక్కడికి వెళ్లావంటూ కలెక్టర్ నిలదీశారు. అనంతరం కలెక్టర్ తిర్మన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, పనితీరును పరిశీలించారు.



అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అక్కడి నుండి పాల్దా గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వంటగదిలోకి వెళ్లి విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. కాగా, పాఠశాలకు 30 మంది విద్యార్థులు హాజరవగా, ముఖ గుర్తింపు విధానం ద్వారా 25 మంది విద్యార్థులు హాజరు మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేయడాన్ని గమనించిన కలెక్టర్ మిగతా విద్యార్థులు ఎఫ్ఆర్ఎస్ హాజరు విషయమై ప్రధానోపాధ్యాయుడు సుమన్ రెడ్డిని ప్రశ్నించారు. సాంకేతిక కారణాల వల్ల నమోదు కాలేదని హెచ్.ఎం తెలుపగా కలెక్టర్ తన సమక్షంలో విద్యార్థుల హాజరును ఎఫ్ఆర్ఎస్ విధానంలో నమోదు చేయించారు. అనంతరం సహకార సంఘం ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. రైతులకు ఇప్పటికే పూర్తి స్థాయిలో యూరియా ఇతర ఎరువులను అందజేశామని సొసైటీ సీఈఓ రాకేష్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాల్దా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందరూ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.

నాలుగు రోజుల్లో భారీ వర్షాలు

● ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి

ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాబోయే నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచన మేరకు అధికారులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎల్లారెడ్డి ఆర్‌డీవో పార్థసింహారెడ్డి అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో డివిజన్ స్థాయి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని టోల్ ఫ్రీ నెంబర్ 9492022475 ఏర్పాటు చేశామని డివిజన్ స్థాయిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. మున్సిపల్



మాట్లాడుతున్న ఆర్డీవో పార్థ సింహారెడ్డి

పరిధిలో కమిషనర్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, నీటిపారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, మండల పరిషత్, అగ్నిమాపక శాఖ, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయండి

జుక్కల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు లో అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారుల వద్ద అధికారులు, నాయకులు డబ్బులు తీసుకోవద్దని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులకు ఇబ్బందులు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. అధికారులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇల్లు పరిశీలించి సాయ సహకారాలు అందించాలి. జుక్కల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి త్వరలోనే నిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలని ఆయన అధికారుల కోరారు. వివిధ శాఖల అధికారులు నియోజవర్గంలో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించాలని ఆయన సూచించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

▸▸ మద్నూర్ మండల ప్రత్యేక అధికారి

మద్నూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించడంతో ఉమ్మడి మద్నూర్ మండలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మద్నూర్ మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయా శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలు భారీ వర్షంలో వాగులు దాటడం, విద్యుత్ స్తంభాలను తాకడం, చెట్ల కింద ఉండటం చేయరాదనీ సూచించారు. తహసీల్దార్ కార్యాల యంలో హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. (హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్ 08464-293099) ఈ సమీక్షా సమావేశంలో తహసీల్దార్ ఎం.డి.ముజీబ్, ఎంపీడీవో రాణి, ఏవో రాజు, మండల ఇరిగేషన్, విద్యుత్, మండల ఎస్‌హెచ్‌వో విజయ్, అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బోధన్,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు. బుధవారం నీటి పారుదల శాఖ ఏఈఈ శ్రీనివాస్, ఏఈఈ సుష్మిత మాట్లాడారు. బోధన్, సాలూర కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లను, సబ్ డివిజన్ ఆఫీస్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైన సమస్యలు వస్తే 9550649689, 7893059397లను సంప్రదించాలన్నారు.

జాగ్రత్తలు పాటించాలి..

సుభాష్‌నగర్: రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ సూచనతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్దకు వెళ్లవద్దని తెలిపారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరద ఉద్రిక్తత తలెత్తిన సందర్భంలో పోలీస్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టి ప్రాణనష్టం లేకుండా చూడాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, వ్యవసాయం, గ్రామాభివృద్ధి, పశుసంవర్ధక, ప్రజారవాణా, నీటిపారుదల శాఖ వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర సమయంలో డయల్ 100కు పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బీర్కూర్‌లో అఖండ హరినామ సప్తాహ

బీర్కూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీరామలయంలో అఖండ హరినామ సప్తహ కార్యక్రమం బుధవారం ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగా వార్కరీలు భజనలు, కీర్తనలు పాడుతూ భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తారు. అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో కాకడ హారతి పూజలు నిర్వహించారు. సప్తహ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సప్తహ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

నగరేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

బీర్కూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న నగరేశ్వర ఆలయాన్ని పునర్ నిర్మించారు. ఆలయాన్ని పునర్ నిర్మించి ఏడాది పూర్తి కావడంతో బుధవారం నగరేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవం వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. నగరేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, కిషోర బాలికల సంఘాల ఏర్పాటుకు చర్యలు

భిక్కనూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వృద్ధులు, కిశోర బాలికలు, వికలాంగుల సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని భిక్కనూరు ఏసీఎం సాయిలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రత్యేక సర్వే చేపట్టి వృద్ధులను, కిశోర బాలికలను, వికలాంగులను గుర్తించి వారి వివరాలను సేకరించడంతో పాటుగా సంఘాల ఏర్పాటు, కలిగే ప్రయోజనాలను వారికి వివరించడం జరుగుతుందన్నారు. ప్రతిగ్రామంలో ఈ సంఘాల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సీఏలు, ఆయాగ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులు, వీవోఏలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

భిక్కనూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తల్లి ఆగమ్మ ఇటీవల మృతి చెందగా శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ బుధవారం పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నారాయణ, లక్ష్మణ్, గణేష్ తండ్రి గొల్ల కనకం అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వారిని మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఓదార్చి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోండ్ల రాంచంద్రం, బుర్రి గోపాల్, రామగల్ల భిక్షపతి, కళ్యాణ్‌కర్ ప్రభాకర్, బోనాల శ్రీనివాస్, బోయిని బలరాం, సిద్ధరాములు, స్వామి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

దోమకొండ(బీబీపేట), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల సంస్కృతి నిర్మూలన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారంలో భాగంగా బీబీపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని వాటి కార్యకలపాల గురించి సమాచారాన్ని తెలియజేసి ప్రభుత్వానికి సహకరిస్తామని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అఖీల్, నరేష్, వెంకటస్వామి, సత్యనారాయణ, రాము, లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు రండి

ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రసిద్ధ గోపాలస్వామి శ్రీకృష్ణ ఆలయంలో శనివారం ఆధ్యాత్మిక వేడుకలు అట్టహాసంగా జరపనున్నట్లు విశ్వ హిందూ పరిషత్ ఎల్లారెడ్డి ప్రఖండ అధ్యక్షులు సాతెల్లి నవీన్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో ఉదయం 7 గంటలకు యజ్ఞం, 10 గంటలకు గోపూజ, 11 గంటలకు ప్రముఖ వక్తల సందేశం, అనంతరం గోపాల కలువ (ఉట్టి కొట్టడం) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1 గం.లకి అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎల్లారెడ్డి పట్టణం, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాతెల్లి నవీన్ కుమార్ కోరారు.

గర్భిణులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రభుకిరణ్



రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రానున్న మూడు రోజులు అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మండలంలోని గర్భిణులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రభుకిరణ్ సిబ్బందికి సూచించారు. బుధవారం భిక్కనూరు పీహెచ్‌సీని ఆయనతనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో పదిరోజుల్లో డెలివరీ ఉన్న గర్భిణీలను సురక్ష ప్రాంతాలకు తరలించాలని, సిబ్బంది అంటుబాటులో ఉండాలని సూచించారు. అధిక వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు బయటకు రాకుండా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. పీహెచ్‌సీ, పల్లె దవాఖానాల్లో సరైనా మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణీ యెమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకట రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

కామారెడ్డిరూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో హలోమాల చలో ఢిల్లీ మాలల పోరుగర్జన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించినట్లు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల రాజనర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదిల్లో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ మద్ద జరగబోయే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి మాలలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ సంగి రాజలింగం, కార్యదర్శి సుతారి సుధాకర్, చిన్న మల్లారెడ్డి, ఎల్లయ్య, బాలరాజు, గోపాల్, నర్సింలు, రాజేందర్, నాగరాజు, శేఖర్, రాజు, చిన్న రాజు, స్వామి, లక్ష్మణ్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



పెద్దచెరువును పరిశీలిస్తున్న ఎస్పీ,అధికారులు

కామారెడ్డిటౌన్,ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి):వచ్చే మూడునాలుగురోజుల భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రాజేష్‌చంద్ర సూచించారు. బుధవారం కామారెడ్డి పెద్దచెరువు, అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువును ఆయన పరిశీలించారు. ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల నీటి ప్రవాహం తీసుకుని వివిధ శాఖల అధికారులతో కలిసి పనిచేయాలని సిబ్బందికి తెలియజేశామన్నారు. ఎక్కడైన వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించిన అక్కడికి ఆ గ్రామప్రజలు వెళ్లవద్దని,రోడ్డుకు ఇరువైపులా స్టాపర్స్ పెట్టి ప్రజల రాకపోకలను నిలుపుదల చేయాలని సూచించారు. పట్టణాలల్లో గ్రామాలలో మట్టితో కట్టిన పురాతన ఇండ్ల సమాచారం తెలుసుకుని సంబంధిత అధికారులతో కలిసి ముందస్తుగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు.వాగులు, చెరువులు నిండిన ప్రాంతాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకోని వెళ్లవద్దని సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని ఏదైన లోపం ఉంటే విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ప్రజలకు ఏమైన ఇబ్బందులు ఉంటే 08468-220069 లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

దోమకొండ : భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని దోమకొండ మండల ప్రత్యేక అధికారిణి జ్యోతి అన్నారు. బుధవారం దోమకొండ మండలకేంద్రంలో మండలంలోని అన్నిశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిణీ మాట్లాడుతూ శిథిలావస్థల్లో ఉన్న ఇండ్లలో నివాసముంటున్న వారిని గ్రాపంచాయతీ, పాఠశాలల భవనాల్లోకి తరలించాలని, కుంటలు, చెరువులు తెగిన, గాలివానకు చెట్టు పడిన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఏదైనా అత్యవసర పని ఉంటే తప్ప ఎవరు ఈ మూడు రోజులు బయటకు రావోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భిక్కనూరు : రానున్న మూడు రోజులు అధిక వర్షాలు ఉన్న నేపథ్యంలో భిక్కనూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భిక్కనూరు ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మండలంలో పాడుబడిన, శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండరాదని, పిల్లలను, గర్భిణీలను, వృద్ధులను బయటకు పంపరాదని, కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ముఖ్యంగా చెట్ల కింద, కరెంట్ స్తంబాల కింద ఎవరు ఉండరాదని, తడితో విద్యుత్ పరికరాలను తాకోద్దన్నారు. గ్రామాల్లో పాడుబడిన, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు ఉన్నవారు తమకు సమాచారం అందిస్తే ప్రభుత్వ భవనాల్లో పునరావాసం కల్పిస్తామన్నారు.

బీర్కూర్ : వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. అధికారులు అప్రమత్త చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ మహబూబ్ అధికారులను కోరారు. బుధవారం బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ తమ గ్రామాలలో ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, కురుస్తున్న ఇళ్ళల్లో నివాసం ఉంటున్న వారికి తాత్కాలిక వసతులు కల్పించాలన్నారు. ప్రజలు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లవద్దన్నారు. వాగులు, వంకలు, చెరువులు, మంజీరా నది వద్దకు వెళ్లవద్దన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిని, ప్రజల్ని అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాల నేపథ్యంలో మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక అధికారి సతీష్‌యాదవ్ తెలిపారు. మండలస్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ మైక్ ద్వారా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేయాలని, చేపల వేటకు, ఈతకు వెళ్లకూడదని, వేడి చేసిన నీటిని తాగాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తమసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎస్సై పుష్పరాజ్, వైద్యాధికారిణీ ఆస్మా, పాల్గొన్నారు.

శాసనసభ్యుడు పోచారంను కలిసిన జిల్లా క్రీడా అధికారి

బాన్సువాడటౌన్ , ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు , బాన్సువాడ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం జిల్లా ఇంచార్జి యువజన , క్రీడాధికారి రంగా వెంకటేశ్వర‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పోచారంను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాన్సువాడలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మినీ స్టేడియం నిర్మాణం చేపట్టారన్నారు. క్రీడాకారులకు , యువకులకు మినీ స్టేడియంలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

నాటిన ప్రతీ మొక్కను రక్షించాలి

భిక్కనూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): నాటిన ప్రతి ఈత మొక్కను గౌడసంఘం ప్రతినిధులు రక్షించాలని దోమకొండ ఎక్సైజ్ సీఐ మదుసూదన్‌రావు సూచించారు. బుధవారం భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చెరువు కట్టతో పాటుగా పలు ప్రాంతాల్లో ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వనమహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామంలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటడం జరుగుతుందన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సబిత, గ్రామపంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సార్గు నరేష్, మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌గౌడ్, నర్సింలు, ఆమీన్, ప్రవీణ్‌గౌడ్, కార్తీక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

పిట్లం ఆగస్ట్ 13(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు, యువత మత్తుకు బానిసై బంగారు లాంటి జీవితాలను నాశనం చెసుకొరాదని మంచి మార్గంలో నడవాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌శేఖర్ అన్నారు. బుదవారం ప్రభుత్వ కళాశాలలో మాదకద్రవ్య నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయనమాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అలాంటి వాటి జోలికి పోరాదని సూచించారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్

సహకార సంఘం సాధారణ సమావేశం

● సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు



పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ నర్సింలు

ఎల్లారెడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పాలకవర్గ సమావేశం బుధవారం సొసైటీ చైర్మన్ ఎగుల నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో ఆదాయ వ్యయాలను సొసైటీ కార్యదర్శి విశ్వనాథం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మర్రి సూర్య ప్రకాష్, మాదిగ పొలయ్య, వెంగళ బాలరాజ్, లంబాడి లక్ష్మణ్, చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, మాచబోయిన సత్యవ్వ, నాగం గోపికృష్ణపార్డే నారాయణ, నర్ల నరసింహులు, కార్యదర్శి యం.విశ్వనాథం సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కలిసి నడుద్దాం.. రైతును రాజుగా నిరూపిద్దాం

సదాశివనగర్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పార్టీలు వేరైనా రైతులంతా ఒకే కోవకు చెందిన వారని భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఒకటిగా చేసి రైతుల కోసం నిరంతరం పాటుపడుదామని భారతీయ కిసానఖ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విట్టల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కుప్రియాల్ గ్రామ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం భారతీయ కిసాన్ సంఘ్ రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రాజ్యానికే వెన్నుముక అని, రైతు లేనిదే మానవ మనుగడ ఉండదని ప్రతిఒక్కరు పార్టీలకు అతీతంగా దినిని గమనించి రైతు సంక్షేమం కోసం తమవంతు కృషి చేయాలన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ రైతు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని, ఇందుకోసమే అన్ని మండలాల్లోని ప్రతి గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ రైతు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు పంట పండించే విధానం, చీడపీడల నివారణ, సస్యరక్షణ చర్యలు, ఎరువుల వాడకం, సేంద్రియ వ్యవసాయ విధానంపై ఎప్పటికప్పుడు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గైని నాగేశ్వర్, జోనల్ అధ్యక్షుడు లొంక వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి మార నారాయణరెడ్డి, వివిధ గ్రామాల భారతీయ కిసాన్ సంఘః అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

● ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

మాచారెడ్డి/పాల్వంచ ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): అధికారులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మాచారెడ్డి మండలకేంద్రంలోని రైతువేదికలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో మండల అభివృద్ధిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు సమయ పాలన పాటించి, పనుల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కావాల్సిన పనులను చేయాలన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యగా ఉంటే చర్యలు తప్పవన్నారు. మండలాభివృద్ధిలో ప్రతిఒక్కరు బాగస్వాములు కావాలన్నారు. ఈ మేరకు మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు.



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.

సన్నాల బోనస్ ఏదీ?

(5వ పేజీ తరువాయి)

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొనుగోలు సకాలంలో కాక రోజుల తరబడి పడిగాపులు కాసిన ఘటనలు ఉన్నాయి. ఇదిలా ఉంటే పంటల సాగులో ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడి ఖర్చు ఎక్కువే. ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందిస్తున్నా రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు. సన్నాలకు ప్రభుత్వం బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని చెబుతున్నా ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్నా జమ కాకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రెండు నెలలైనా బోనస్ రాలేదు

● సాయిరెడ్డి, బాన్సువాడ

ప్రభుత్వం బోనస్ ఇస్తుందనే ఆశతో దిగుబడులు రాకున్నా పదెకరాలలో సన్న రకం ధాన్యాన్ని సాగు చేశాను. 240 క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తే ప్రభుత్వ కేంద్రంలోనే విక్రయించాను. బోనస్‌కు సంబంధించిన రూ.1.18లక్షలు రావాల్సి ఉంది. ధాన్యం విక్రయించి రెండునెలలు అవుతున్నా బోనస్ డబ్బులు మాత్రం ఖాతాలో జమకావడం లేదు. బోనస్ డబ్బులు వస్తే వానాకాలం పెట్టుబడులకు ఎంతోకొంత ఆసరా అవుతోంది.

రూ.2.25లక్షల బోనస్ డబ్బులు రావాలి

● నర్సింహారెడ్డి, బాన్సువాడ

బాన్సువాడ పట్టణ శివారులో 19 ఎకరాలలో గత యాసంగి సీజన్‌లో సన్న రకం ధాన్యాన్ని సాగు చేశాను. 450 క్వింటాళ్ల వరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాను. మద్దతు ధర డబ్బులు వచ్చినప్పటికీ సన్నాలకు సంబంధించిన బోనస్ రూ.2.25లక్షలు పెండింగ్‌లోనే ఉన్నాయి. బోనస్ డబ్బులు ప్రభుత్వం వెంటనే జమ చేయాలి.

విద్యార్థుల వీపుపై మోత

(5వ పేజీ తరువాయి)

చదివి చాలా మంది విద్యార్థుల పరిస్థితి ఇదే రకంగా ఉంటుంది. పుస్తకాల బ్యాగును వీపుపై వేసుకోవడం వల్ల వెన్నెముకపై భారం పడుతోంది. దీంతో అది దెబ్బతినే ప్రమాదం ఉందని పిల్లల వైద్యులు పేర్కొంటున్నారు. వెన్నుపూసపై అధిక భారం పడితే 15 ఏళ్లలోపు పిల్లల శరీరంలో వివిధ రకాల మార్పులు సంభవిస్తాయని వివరిస్తున్నారు. ఈ వయస్సులో వెన్నముకపై సామర్థ్యానికి మించి భారం వేయడం వల్ల అనేక సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. వెన్నముక, మెడ నొప్పులు వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో వ్యత్యాసం ఇలా..

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరు సబ్జెక్టులకు సంబంధించిన ఆరు పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉంటాయి. ఏ వయస్సు పిల్లలకు ఆ వయస్సుకు తగ్గట్టుగా పుస్తకాలను అందిస్తూ బోధనను సాగిస్తుంటారు. స్లిప్, వీక్లి ఇతర పరీక్షలకు పాఠశాలల్లోనే పేపర్లు అందించి పరీక్షలు నిర్వహిస్తుంటారు. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం అందుకు విరుద్ధంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపేందుకు ఒకటి, రెండు తరగతులు చదివే విద్యార్థులకు 10 నుంచి 15 పుస్తకాలు,ఒక్కో సబ్జెక్టుకు తరగతి వర్క్ బుక్, హోంవర్క్, ప్రాజెక్ట్, స్లిప్ టెస్ట్ నోట్స్, ఇలా మూడు నాలుగు విభాగాలుగా పుస్తకాలను కొనిపించేలా చేస్తున్నారు. పుస్తకాలు, నోట్‌బుక్‌లు కలిసి ఒక విద్యార్థి దాదాపు 15 నుంచి 20 అవుతుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

చట్టాలపై ఎక్కడా కనిపించని అవగాహన

విద్యాహక్కు చట్టంపై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులు అసలు స్కూల్ బ్యాగులే మోయకూడదు. ఆపై తరగతి విద్యార్థులు శరీర బరువు కంటే 10 శాతం మించి మోయకూడదు. విద్యార్థి పాఠశాలకు రోజు తెచ్చుకోవాల్సిన పుస్తకాలు శాస్త్రీయ అంచనాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు మార్గదర్శకాలు ఇవ్వాలి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రతీ విద్యార్థికి లాకర్లు, డెస్కులు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయకుంటే నిబంధనల ప్రకారం పాఠశాలలపై చట్టపరంగా చర్యలు తీసుకునే హక్కు విద్యాశాఖకు ఉంది. పాఠశాల గుర్తింపు రద్దుతో పాటు రూ.3లక్షల జరిమానా విధించవచ్చు. దీంతో పాటు 2006లోని పాఠ్యపుస్తకాలు తగ్గించాలని అప్పటి ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చిందని కానీ అది ఎక్కడా అమలు కావడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలు నాలుగైదు అంతస్థులో ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. దాంతో విద్యార్థులు పుస్తకాల బ్యాగులు అన్ని అంతస్తులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. విద్యాహక్కుచట్టం ప్రైవేట్ పాఠశాలల్లో అమలు అవుతుందా లేదా చూసుకోవడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ యాజమాన్యాలను ప్రశ్నించేలా చట్టంపై అవగాహన తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విద్యార్థులకు బుక్‌లు, పెన్నుల పంపిణీ

నసురుల్లాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బుధవారం ఎస్ఐ రాఘవేంద్ర బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని, చదువులో రాణించి ఉజ్వల భవిషత్తు సంపాదించుకోని, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామ దత్తత కానిస్టేబుల్ సాగర్ గౌడ్, గ్రామ యువకులు కర్ణం భాస్కర్, అయినాల శివ, వినోద్, నాగరాజు, అజయ్, మహేష్, వేణు, రాజు, అరుణ్, సంజీవ్, మహేందర్, గంగా ప్రసాద్, సాయి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పిట్లం ఆగస్ట్ 13 : వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్థార్ నారాగౌడ్ అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వర్షాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలపై మండల స్థాయి అధికారులతో సమావేశం తహశీల్థార్ ఏర్పాటు చెశారు.ఈసమావేశంలో తహశీల్థార్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు బారి వర్షాలు కురిసె అవకాశం ఉన్నందున ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామాలలో ఎమైన సవస్యలు తలెత్తితె వెంటనె తమ దృష్టికి తెవాలన్నారు. వర్షాలు అధికంగా కురిస్తె ప్రజలు పురాతన ఇంటిలో ఉండరాదని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రఘు, ఎస్సై వెంకట్రావ్, మండల స్థాయి అధికారులు పాల్గోన్నారు.

కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న ఎస్సై భార్గవ్ గౌడ్

నాగిరెడ్డిపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ విద్యార్థులను కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తాను మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడినని పట్టుదలతో చదివి ఈ స్థాయికి వచ్చినట్టు తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. కష్టపడి చదివి ఉత్తమ స్థాయికి ఎదగాలని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కళాశాలలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూపాయలు, సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు 2,500 రూపాయలు బహుమతిగా అందజేస్తానని మండలంలోని గోలిలింగాల్ మాజీ సర్పంచ్ మురళి సభలో ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరేందర్, కళాశాల ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు మురళి గౌడ్, కళాశాల లెక్చరర్ల బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

